
GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 221 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 02-02-2025 | పేజీలు : 3

## దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ :చంద్రబాబు



**టీ మీడియా, ఫిబ్రవరి 1, వెలగపూడి:**వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ప్రశంసించారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26పై ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను ఆమె ప్రవేశపెట్టారని ర్కొన్నారు.రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# నివ్వెర పర్చిన నిర్మలమ్మ



- రూ.50,65,345 కోట్లుతో బడ్జెట్
- రైల్వే బడ్జెట్ రూ.2.65 లక్షల కోట్లు
- తెలంగాణకు నిరాస
- సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్
- ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు
- బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులు
- రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు

**టి మీడియా, ఫిబ్రవరి 1,ఢిల్లీ బ్యూరో:** లోక్‌సభలో బడ్జెట్‌ను ఎనిమిదోసారి ప్రవేశపెట్టారు .కేంద్రమంత్రినిర్మలాసీతారామన్. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అంటూ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. రూ. 50,65,345 కోట్లు తో బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఎపి లోని పోలవరం ప్రాజెక్టు బ్యాలెన్స్ గ్రాంట్ రూ.12,157.53 కోట్లుగా తెలిపింది.%-% కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం%ా% మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. మరోసారి కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ప్రశంసించారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు.బీమారంగంలో వంద శాతం ఎఫ్‌డీఐకు అవకాశం కల్పించారు. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇచ్చారు. నిర్మలాసీతారామన్ మాట్లాడుతు దేశంలో కొత్తగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకొస్తున్నట్లుప్రకటించారు. దీని ద్వారా దేశంలో వెనుకబడిన వంద జిల్లాల్లో వ్యవసాయ రంగ ప్రోత్సాహానికి ఉపయోగపడుతుందని చెప్పారు. కోటి 70లక్షల మంది గ్రామీణ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు నిర్మలాసీతారామన్. దేశంలో 10 విస్తృత రంగాలపై కేంద్రం దృష్టి సారిస్తుందన్నారు. వీటి ద్వారా వ్యవసాయ వృద్ధితోపాటు ఉత్పదకత పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయం, పెట్టుబడులు, ఎగుమతి రంగాలను పవర్‌ఫుల్ ఇంజిన్లుగా అభివర్ణించారు నిర్మలాసీతారామన్. వీటి ద్వారా వికసిత్ భారత్‌ను సాధిస్తామన్నారు. ఎడిబుల్ ఆయిల్ సీడ్స్ కోసం జాతీయ మిషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించారు నిర్మలాసీతారామన్. ఎడిబుల్ ఆయిల్స్, పప్పులు ద్వారా స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.కాగా.. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌కు కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు ప్రకటించింది. కేంద్ర బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేశారు. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు నిర్మలా సీతారామన్.. దీనిద్వారా.. బీహార్ రైతులకు భారీగా లబ్ది చేకూరనుంది. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక చేపట్టామని. ఐ ఐ టి పాట్నాను విస్తరిస్తామని తెలిపారు. బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల నిర్మాణం.. ఇందులో భాగంగా పాట్నా ఎయిర్‌పోర్టు విస్తరణ.. వెస్టర్న్ కోసి ప్రాజెక్టుకు మంజూరు.. బిహార్ మిథిలాంచల్ ప్రాంతంలో కొత్తగా రేవు ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంది.. మొత్తం 243 నియోజకవర్గాలకు అక్టోబర్ లేదా నవంబర్ 2025లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

### రైల్వే బడ్జెట్ రూ. 2.65 లక్షల కోట్లు

ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు గరిష్ఠ స్థాయిలో వరుసగా 8వ సారి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో శనివారంనాడు ప్రవేశపెట్టారు. అయితే రైల్వే శాఖకు సంబంధించి ఎలాంటి కీలక ప్రకటనలు చేయలేదు. వార్షిక బడ్జెట్ 2025లో వరుసగా రెండో ఏడాది రైల్వే శాఖకు రూ.2,65,200 కోట్లు కేటాయించారు. రైల్వే కేటాయింపుల్లో భద్రత, ఎలక్ట్రిఫికేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైల్వే బడ్జెట్‌లో 66 వేల కోట్ల రూపాయలను పెన్షన్ ఫండ్‌కు కేటాయించగా.. కొత్త లైన్లు వేయడానికి రూ.32,235 కోట్లు వెచ్చించనున్నారు. లైన్ల డబ్లింగ్ కోసం రూ.32,000 కోట్లు, గేజ్ లైన్లుగా మార్చేందుకు రూ.4,550 కోట్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. విద్యుత్ లైన్లకు రూ.6,150 కోట్లు, సిబ్బంది సంక్షేమానికి రూ.833 కోట్లు కేటాయించారు. రైల్వే సిబ్బంది శిక్షణ నిమిత్తం రూ.301 కోట్లు వెచ్చించనున్నారు. అదే సమయంలో రైల్వే సేఫ్టీ ఫండ్‌కు రూ.45 వేల కోట్లు కేటాయించనున్నారు. సామాన్య రైల్వే ప్రయాణీకులకు మేలు కలిగే కీలక అంశాలు బడ్జెట్‌లో ఉన్నాయి. 17,500 నాన్ ఏసీ, స్లీపర్ కోచ్‌లను తయారు చేయనున్నట్లు బడ్జెట్‌లో తెలిపారు.

### ప్రస్తావన లేని కవచ్ కొత్త వెర్షన్

రైల్వే ప్రమాదాలను తగ్గించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీని కింద దేశంలోని ప్రధాన రైల్వే మార్గాల్లో కవచ్ అప్‌గ్రేడ్ వెర్షన్ 4.%ఉ%ను ఇన్‌స్టాల్ చేసే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కవచ్ కొత్త వెర్షన్ రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తో ఇటీవల ఆమోదించబడింది. అయితే బడ్జెట్‌లో దీనికి సంబంధించి ఎలాంటి కొత్త ప్రకటన చేయలేదు. దీనికి బదులుగా మునుపటి ప్రకటనలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టింది. రైల్వే మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం మేరకు భారతీయ రైల్వేలు అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఢిల్లీ-ముంబై మరియు ఢిల్లీ-కోల్‌కతా ఉన్నాయి. ఈ రెండు మార్గాల్లో కవచ్ కొత్త వెర్షన్‌కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా ముంబై-చెన్నై, చెన్నై-కోల్‌కతా మార్గాల్లో కూడా కవచాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ విధంగా మొత్తం దాదాపు 9 వేల కి.మీ పొడవునా ట్రాక్‌ను కచావ్‌తో అమర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.( పూర్తి వివరాలు లోన పేజీల్లో)

## తెలంగాణకు మరోసారి అన్యాయం

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 1, హైదరాబాద్ :** కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం%ా% మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. మరోసారి కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు..కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారు..ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు.

## రక్షణ రంగానికి రూ. 6.81 లక్షల కోట్లు




**టీ మీడియా, ఫిబ్రవరి 1,ఢిల్లీ:**నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రెండో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.6.81 లక్షల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే రక్షణ రంగ కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,81,210 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గతేడాది(బడ్జెట్ 2024) రక్షణ రంగ కేటాయింపులు రూ.6,21,940 కోట్లుగా ఉంది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ సారి రక్షణ బడ్జెట్ 9 శాతం పెరగడం విశేషం. బడ్జెట్‌లో మొత్తం రక్షణ మూలధన వ్యయం రూ.1,92,387 కోట్లుగా నిర్ణయించారు. ఇందులో పింఛను కోసం రూ.1,60,795 కోట్లు కలిపి రెవెన్యూ వ్యయం రూ.4,88,822 కోట్లుగా ఉంచారు. మూలధన వ్యయం కింద ఎయిర్‌క్రాఫ్ట్, ఏరో ఇంజన్లకు రూ.48,614 కోట్లు, నావికాదళానికి రూ.24,390 కోట్లు కేటాయించారు. ఇతర పరికరాల కొనుగోలు కోసం రూ.63,099 కోట్లు కేటాయించారు.

### గత బడ్జెట్‌లోకేటాయింపులు ఇలా..

కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగానికి 2023-24 బడ్జెట్‌లో రూ.5.93 లక్షల కోట్లు కేటాయించగా.. 2024-25లో రక్షణ బడ్జెట్ రూ.6.21 లక్షల కోట్లకు పెంచారు. ఫిబ్రవరిలో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లో మొత్తం కేటాయింపుల్లో ఎలాంటి మార్పు లేదు. మధ్యంతర బడ్జెట్‌లో కేవలం రూ.10,000 కోట్లు మాత్రమే మూలధన వ్యయం పెరిగింది.

## వితంతువుల ప్రత్యేక కుటుంబం

### మల్లన్న సాగర్ పరిహారంపై హైకోర్టు తీర్పు



**టి మీడియా, ఫిబ్రవరి 1,హైదరాబాద్ బ్యూరో :**

కొమురవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిమిత్తం భూసేకరణతో ఇళ్లు కోల్పోయిన వితంతువులను ప్రత్యేక కుటుంబంగా పరిగణించి పునరావాస, పునర్నిర్మాణ పథకం కింద పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ భూసేకరణ సిద్దిపేట జిల్లా తొగుట మండలం వేములఘాట్‌లో చేపట్టారు.గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, వితంతువులను ప్రత్యేక కుటుంబంగా పరిగణించాల్సిందేనని తెలిపింది. దీనిపై బాధితులు సమర్పించిన వినతి పత్రాన్ని పరిశీలించి, నాలుగు నెలల్లో పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2016-19 మధ్య మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం వేములఘాట్ గ్రామం చుట్టూ దాదాపు 2,500 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. దీంతో ఈ గ్రామం మొత్తం ముంపునకు గురైంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇళ్ల సేకరణ కోసం 2019లో ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

ఈ నోటిఫికేషన్ ప్రకారం అందరినీ నిర్వాసితులుగా గుర్తించి పరిహారం చెల్లించాల్సి ఉందంది. కానీ అధికారులు తమకు పరిహారం చెల్లించకపోవడాన్ని చీర్ల గంగవ్వ, మరో 35 మంది వితంతువులు హైకోర్టులో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్ల వయసు 65 ఏళ్లు దాటిందని, భర్తలు లేకపోవడంతో పిల్లలు, బంధువుల వద్ద ఉంటూ ఆశ్రయం పొందుతున్నారని తెలిపారు. కేవలం వీరు పిల్లల వద్ద ఉన్నారనే కారణంగా ఒకే కుటుంబంగా పరిగణించి పరిహారం నిరాకరించారని న్యాయస్థానానికి తెలిపారు.

గతంలో ఇదే గ్రామంలోని పలువురు భూసేకరణ ప్రక్రియ చట్టప్రకారం జరగలేదంటూ హైకోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వితంతువులను ప్రత్యేక కుటుంబంగా పరిగణించి భూసేకరణ చట్టం లేదా జీవో 120, మరేదైనా పథకం కింద పరిహారం చెల్లించాలంటూ అప్పట్లో న్యాయస్థానం ఆదేశించిందని తెలిపారు. ఈ మేరకు పిటషనర్లు పరిహారం కోసం గత ఏడాది డిసెంబులో వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదని వివరించారు.

అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ, గత ఉత్తర్వుల నేపథ్యంలో పునరావాస, పునర్నిర్మాణ పథకం కింద పరిహారం చెల్లింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారని చెప్పారు. పిటిషనర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి పిటిషనర్ల విజ్ఞప్తిపై విచారణ చేపట్టి చట్టప్రక్రారం వితంతువులకు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. పరిహారం చెల్లింపు సమయంలో ప్రాజెక్టు నిర్వాసితుల కింద వితంతువులు ప్రత్యేక కుటుంబమేనని, ఆ మేరకు భూసేకరణ చట్టం నిబంధనలు, జీవో 120, మరేదైనా పథకాన్ని వర్తింపజేయాలంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు.

### బీజేపీలో చేరిన 8మంది

## సిట్టింగ్ ఎమ్మెల్యేలు

### -అసెంబ్లీ స్పీకరుకు రాజీనామా లేఖలు




**టి మీడియా, ఫిబ్రవరి 1, ఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ షాక్ తగిలింది. ఆప్‌నకు చెందిన 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు శనివారం బీజేపీలో చేరిపోయారు. ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు శుక్రవారం రోజే ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేశారు. ఈ ఎమ్మెల్యేల్లో కొందరు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై అవినీతి ఆరోపణలు చేయగా, మరికొందరు అసలైన భావజాలం నుంచి ఆప్ దారితప్పిందని విమర్శించారు. బీజేపీలో చేరిన ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ నుంచి టికెట్ లభించకపోవడం గమనార్హం.బీజేపీలో చేరిన ఆప్ ఎమ్మెల్యేల జాబితాలో వందనా గౌర్ (పాలం), రోహిత్ మెహ్రౌలియా (త్రిలోక్ పురి), గిరీశ్ సోని (మాదీపూర్), మదన్ లాల్ (కస్తూర్బా నగర్), రాజేశ్ రిషి (ఉత్తమ్ నగర్), బి.ఎస్.జూన్ (బిజ్వాసన్), నరేశ్ యాదవ్ (మెహ్రౌలీ), పవన్ శర్మ (ఆదర్శ్ నగర్) ఉన్నారు. బీజేపీలో చేరిన వెంటనే వీరంతా తమ రాజీనామా లేఖలను అసెంబ్లీ స్పీకరుకు పంపారు. తమ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్లు ఆ లేఖల్లో స్పష్టంగా ప్రస్తావించారు.

**ఢిల్లీ 'ఆప్‌ద' నుంచి బయటపడుతుంది: బైజయంత్ పాండా**

బీజేపీలో చేరిన వారిలో ఆప్ మాజీ ఎమ్మెల్యే విజేందర్ గార్గ్ సహా పలువురు నేతలు ఉన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఢిల్లీ బీజేపీ ఇంఛార్జ్ బైజయంత్ పాండా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా సమక్షంలో వీరంతా కాషాయ కండువాలను కప్పుకున్నారు. ఆప్ నేతలకు బీజేపీలోకి బైజయంత్ పాండా స్వాగతం పలికారు. "ఢిల్లీ రాజకీయాల్లో ఇది చారిత్రక దినం. వాళ్లంతా 'ఆప్‌ద' నుంచి బయటపడ్డారు. ఫిబ్రవరి 5న పోలింగ్ తర్వాత ఢిల్లీ కూడా 'ఆప్‌ద' నుంచి బయటపడుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కిస్తారు.

**ఆప్‌నకు ఎదురుగాలి వీస్తోంది: అమిత్‌షా**

ఢిల్లీలో ఆప్‌నకు బలంగా ఎదురుగాలి వీస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. "ఆప్ నడుపుతున్న 3జీ ప్రభుత్వంలో ఘప్లా(అస్తవ్యస్తం), ఘుస్ బైఠియో కో పనా(చొరబాటుదారులకు ఆశ్రయం), ఘోటాలా(కుంభకోణం) మాత్రమే ఉన్నాయి. అందుకే ఆప్‌నకు వ్యతిరేకత ఎదురవుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అవినీతి కుంభకోణాలు, అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించడం అనేవి ఆప్ చేసిన పెద్దతప్పులని షా ధ్వజమెత్తారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ప్రజలంతా చీపుర్లు చేతపట్టి మరీ ఆప్‌ను తరిమికొట్టేందుకు సిద్ధమయ్యారన్నారు. "విశ్వాస ఘాతకుల చెర నుంచి మేం ఢిల్లీకి విముక్తి కల్పిస్తాం. 'ఆప్?'ద లేకుండా చేస్తాం. లిక్కర్ మాఫియా జాడ లేకుండా చేస్తాం" అని ఆయన తెలిపారు. "ప్రజలు ఓట్లు వేసేటప్పుడు చైతన్యవంతంగా వ్యవహరించాలి. కొంచెం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఢిల్లీ అల్లర్లకు బాధ్యులైన వారు తిరిగి అధికారంలోకి వస్తారు. ఢిల్లీని కాపాడిన వాళ్లు కావాలా? ఢిల్లీలోని అల్లర్లలోకి నెట్టిన వాళ్లు కావాలా? ప్రజలే తేల్చుకోవాలి" అని అమిత్‌షా చెప్పారు.

### క్యాన్సర్ బాధితులకు

## బడ్జెట్ భరోసా..

### -ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ రద్దు..!




**టీ మీడియా,ఫిబ్రవరి 1,ఢిల్లీ:**ఇది ప్రజల బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరవాత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలివి. నిజంగానే.. సామాన్యులను దృష్టిలో పెట్టుకుని ఊరటనిచ్చే నిర్ణయాలు ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అందుబాటు ధరలో లేని వాటిని.. మధ్య తరగతి వాళ్లకి అందేలా కీలక ప్రకటనలు చేశారు.ముఖ్యంగా చెప్పుకోవాల్సింది లైఫ్ సేవింగ్ డ్రగ్స్ ధరల గురించే. క్యాన్సర్ మహమ్మారి ఎంత మంది ప్రాణాలు తీస్తోందో ఎన్నో రిపోర్ట్‌లు చెబుతున్నాయి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు భారత్ గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇప్పటికే సర్వికల్ క్యాన్సర్‌ని అరికట్టేందుకు కృషి చేస్తోంది. అయితే.. క్యాన్సర్ వచ్చిందంటే..ట్రీట్‌మెంట్ ఓ నరకం. పైగా చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం ఇది. సామాన్యులకు ఇలాంటి జబ్బులు వస్తే వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి. క్యాన్సర్‌కి సంబంధించిన మందుల ధరలూ భారీగానే ఉంటాయి. మొత్తంగా%ా%ఈ జబ్బు ప్రజల్ని శారీరకంగానే కాకుండా.. ఆర్థికంగానూ దెబ్బ తీస్తోంది. అందుకే..కేంద్రం ఈ సమస్యపై దృష్టి సారించింది. క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తున్నట్టు ప్రకటించిందక్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గిస్తే ఆ మేరకు వాటి ధరలు తగ్గుతాయి. ఫలితంగా అవి సామాన్యులకు అందుబాటులోకి వచ్చేస్తాయి. అంతే కాదు. క్యాన్సర్ బాధితుల కోసం మరో కీలక ప్రకటన కూడా చేసింది కేంద్ర ప్రభుత్వం. దేశవ్యాప్తంగా ప్రత్యేకంగా 200 క్యాన్సర్ డే కేర్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. పైగా వీటిని జిల్లా హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అంటే..జిల్లా స్థాయిలో సేవలు అందిస్తే చాలా మందికి హెల్ప్ అవుతుందన్నది కేంద్రం ఆలోచన. వీటి ద్వారా బాధితులకు పెద్ద ఎత్తున భరోసా ఇవ్వడంతో పాటు చికిత్స అందించేందుకు ప్రణాళికలు రచించింది.కేవలం క్యాన్సర్ ఔషధాలపైనే కాదు%ా%మొత్తంగా 36 లైఫ్ సేవింగ్ డ్రగ్స్, మెడిసిన్స్‌ని బేసిక్ కస్టమ్స్ డ్యూటీ జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. మరో 6 లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌పై 5% మేర కస్టమ్స్ డ్యూటీ విధించనుంది. ఐ సి ఎం ఆర్లె క్కల ప్రకారం దేశవ్యాప్తంగా సుమారు 7 కోట్ల మంది అరుదైన వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. వీటి నుంచి ఉపశమనం లభించాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పనిసరి అని భావిస్తోంది కేంద్రం. ఇప్పటికే క్యాన్సర్‌కి సంబంధించిన మూడ రకాల ట్రీట్‌మెంట్‌పై కస్టమ్స్ డ్యూటీని మినహాయించింది. ఇప్పుడు వీటి మందులపైనా పన్నులు తగ్గించి ఊరటనిచ్చింది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు హతం

**టి మీడియా, ఫిబ్రవరి 1,బీజాపూర్ :**
ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్?కౌంటర్?లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో భద్రతా దళాలు, నక్సల్స్ మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నక్సల్స్ చనిపోయారని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని, అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు చెప్పారు.శనివారం ఉదయం 8.30 గంటలకు ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని సీనియర్ పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కోసం భద్రతా దళాలు, పోలీసులతో కూడిన ప్రత్యేక బృందం శుక్రవారం రోజునే గంగలూర్ అడవుల్లోకి ప్రవేశించింది. మావోయిస్టుల



స్థావరాలను గుర్తించేందుకు దాదాపు ఒకరోజంతా అడవులను జల్లెడ పట్టింది. ఈక్రమంలోనే శనివారం ఉదయం తారసపడిన మావోయిస్టులు, భద్రతా బలగాలపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు జరిపిన ప్రతి కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు.

**స్పష్టమైన సమాచారంతోనే!**

మావోయిస్టుల పశ్చిమ బస్తర్ డివిజన్ కార్యకర్తలు గంగలూర్ అడవుల్లో ఉన్నట్లు పోలీసులకు స్పష్టమైన సమాచారం అందింది. దాని ఆధారంగానే ఈ ఆపరేషన్‌ను నిర్వహించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.
ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని తెలిపారు. ఇందులో జిల్లా రిజర్వ్ గార్డ్ సిబ్బంది, పోలీసుల స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది, కోబ్రా సిబ్బంది పాల్గొన్నట్లు వెల్లడించారు.

# గుండెపోటుతో బిఆర్ఎస్ నాయకులు మృతి

- నివాళులు అర్పించిన రావుల, నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**



అత్యంత ఆప్తుడు నాథమయ్యను కోల్పోవడం నాకు వ్యక్తిగతంగా తీరని దుఃఖాన్ని మిగిల్చింది. పార్టీ పట్ల విధేయత నాయకుణ్ణి పట్ల విశ్వాసం ఉన్న నాయకులు నాతమయ్య.ప్రజా సంక్షేమం పట్ల ఆయన చిత్తశుద్ధి భావితరాలకు ఆదర్శం అని రావుల.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి,రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు అన్నారు.పాతపల్లికి చెందిన సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు నాధమయ్య శుక్రవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి పాతపల్లికి చేరుకొని ఆయన పార్థివ దేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితం మొత్తం నా అడుగులో అడుగు వేశారని ఎప్పుడు కలసిన గ్రామ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోరుకునే వారని కొనియాడారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుకున్నారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట వనం.రాములు, కర్రేస్వామి,రాజశేఖర్, కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్లారెడ్డి,టి.ఎన్.ఎల్లారెడ్డి, మాజీద్, వడ్డే.రమేష్,తదితరులు ఉన్నారు.

**నాతమయ్యను కోల్పోవడం దురదృష్టకరం : సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాథమయ్య అకస్మాత్తుగా మరణించడం దురదృష్టకరం అని నిరంజన్ రెడ్డి అన్నారు. క్రమశిక్షణ గలిగిన నాయకుడిని కోల్పోవడం తీరని లోటని భగవంతు వారి ఆత్మకు శాంతి కలిగించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాతమయ్యా పార్థీవ దేహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

**టీ మీడియా,పిబ్రవరి 1,ఎండపల్లి :**
మండలంలోని రాజారాంపల్లిలో ఘనంగా మార్కెండయ్య స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల దైవమైన మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని మార్కండేయ స్వామి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ.సంఘంలోని వారు అందరు ఐక్యతగా ఉండాలని, ఐకమత్యంగా ఉండి మార్కండేయ గుడి నిర్మాణానికి సంఘం సభ్యులు అందరు సహకరించి గుడి నిర్మాణానికి కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల లక్ష్మణ్,ఉపాధ్యక్షులు సిరుమల్ల నరసింగం, ప్రధాన కార్యదర్శి బైరిరామచంద్రం, కోశాధికారి దావనపల్లి ప్రభాకర్, సిరుమల్ల గురువయ్య, తాజా మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేష్,తుమ్మ రవీందర్, తుమ్మ శ్రీనివాస్, గాజుల రామస్వామి,ఓడ్నాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ల పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్

**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**



జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా సామాజిక కార్యకర్త టైలర్.మన్నెం శినివారం హెల్మెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా టైలర్. మన్నెం ఒక్క బాధ్యత కలిగిన సామాజిక కార్యకర్తగా సమాజానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. సమాజములో ఉన్న మూఢ నమ్మకాలు, రుగ్మతలు పట్ల ప్రజలను చైతన్యం చేస్తూ అనేక సామజిక కార్యక్రమాలు చేస్తూ మన్నెం ఆదర్శంగా నిలిచారని యువత మన్నెంను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బచ్చు రాము,గంధం.నాగరాజు,ఎల్.అశోక్,చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**టీ మీడియా,ఫిబ్రవరి 1,గోదావరిఖని :**



గోదావరిఖని పట్టణంలోని స్థానిక లేబర్ కోర్టు పక్కన శనివారం గాంధీనగర్ నూరాణి అరబిక్ స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ, డాక్టర్ భవ్య,ఈ సందర్భంగా షేక్ హాజీ అలీ మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ ల లో నిరుపేద ప్రజలకు కంటి చూపు సరిగా లేకపోవడం, కళ్ళలో నుండి నీరు రావడం,వారికోసం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు వైద్యురాలు డాక్టర్ భవ్య,వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకున్నారు. రాబోయే రోజుల్లో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తరపున ప్రజలందరికీ మరిన్ని సేవలు చేయబోతున్నట్లు అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండబ్ల్యూఓ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ,జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ బాజీ, వైస్ ప్రెసిడెంట్ ఎండి జాకీర్ హుస్సేన్,జానీ ఆర్ట్స్, జాయింట్ సెక్రటరీలు ఎండి హుసేన్,ఎండి ముబీన్. కోశాధికారి సయ్యద్ మోహిన్,లీగల్ అడ్వైజర్ ఎండి షానవాస్,చీఫ్ సెక్రటరీ ఎండి మునవర్, వైద్య సిబ్బంది సుమా, భాగ్య,షాహిద్,ఆటో యూనియన్ మాజీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ బురఖాన్, అఫ్జల్,టిప్పు, అన్వర్, ఆఫ్రిది, షఫీ, సయ్యద్ ఖాదర్ అలీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన శుభానంద దేవి ముక్తేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు

**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:**
శనివారం రోజు 131 బాపునగర్ శుభానందా దేవి ముక్తేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి దేవాలయ నిర్మాణ పనుల దశను ఎమ్మెల్యే కు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శుభానంద దేవి ముక్తేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి దయానంద్, సలహాదారులు ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వానం

**టీ మీడియా, ఫిబ్రవరి 1, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు శ్రీవారి బ్రహ్మోత్సవాల జాతరకు ఆహ్వానాన్ని అందజేశారు.అనంతరం వారి ఆహ్వానాన్నీ స్వీకరించి గుడికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఠాకూర్ రాజేందర్ సింగ్, లక్ష్మణ్, పి బలరాం, మురళి గౌడ్, లింగం గౌడ్, శ్రీరాము గౌడ్ గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ లకు సన్మానం

**టీ మీడియా,ఫిబ్రవరి 1, ఆత్మకూర్ :**





ఆత్మకూర్ అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ ల పదవీకాలం ముగిసిన సందర్భంగా, తెలంగాణ భవన్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్పర్సన్ సన్మాన కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ ని, ఒరిజినల్ మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణ్ గౌడ్ లను సన్మానించిన బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి దేవస్థానం హుండీ లెక్కింపు

**టీ మీడియా, ఫిబ్రవరి 1,చిన్నచింతకుంట :**



చిన్నచింతకుంటమండలంలోని శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపూర్, శ్రీ స్వామి వారి హుండీ లెక్కింపు చేయగా రూ 14,97,672 ఆదాయం వచ్చిందని ఇఓ మదనేశ్వార్ రెడ్డి మరియు చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మకర్తల మండలి సభ్యులు బాదం వెంకటేశ్వర్లు భాస్కరా చారి, పి.నాగరాజు కుర్వ రాము, శేఖర్, మండ్ల రాములు, చక్రవర్దెన్ రెడ్డి కమలాకర్,రాఘవేంద్ర కురుమూర్తి, గ్రామం వెంకటేశ్వర్ రెడ్డి. మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ శ్రీనివాసులు ఆలయ సిబ్బంది భక్తులు హరిబాబు శ్రీవారి సేవ బృందం పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా ఏం రవి బాబు

**టీ మీడియా,ఫిబ్రవరి 1, ఆత్మకూర్ :**



అమర్చింతలో కొత్త కమిషనర్ గా రవిబాబు బాధ్యతలు తీసు కున్నారు. మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపల్ కమిష నర్గా బదిలీ అయ్యారు. అమర్ చింత కమిషనర్ స్థానంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఏం రవిబాబు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం


**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపాలిటీకి మంచిర్యాల జిల్లా మంద మర్రి మున్సిపాలిటీ నుండి బదిలీపై విచ్చేసిన ఎన్. వెంకటేశ్వర్లు కమిషనర్ ను వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ సంస్థకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పలు సామాజిక కార్యక్రమంలో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.టి శ్యామ్, జిల్లా అధ్యక్షులు విశ్వం బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గొర్ల శైలన్ కుమార్ , విఘ్నేశ్వర చారి పాల్గొన్నారు.

## చంటి బాబుతో వచ్చి సత్తా చాటిన మహిళా కానిస్టేబుల్

**టీ మీడియా,ఫిబ్రవరి 1,వరంగల్ క్రైమ్:**



కరీంనగర్లో జరుగుతున్న మూడో రాష్ట్ర పోలీస్ క్రీడా పోటీల్లో శనివారం ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది.వరంగల్ పోలీస్ బృందానికి చెందిన మహిళా కానిస్టేబుల్ రజియా బేగం తన ఏడాదిన్నర కొడుకును ఇంట్లో వదిలిపెట్టి ఉండలేక తనతో పాటు క్రీడా మైదానానికి తీసుకొచ్చింది.ఈరోజు ఉదయం తన బాబు సమక్షంలో జరిగిన డిస్కస్ త్రో ఫైనల్స్లో సత్తా చాటి సిల్వర్ మెడల్ సాధించింది.దీంతో అధికారులు,తోటి క్రీడాకారులు ఆమెను అభినందించారు.

# డైరీ ఆవిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :** జర్నలిస్టు ఆరోగ్య సమాజ అభివృద్ధికి కృషి చేయాలని లోకల్ బాడీ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు నూతన డైరీ ని ఆవిష్కరించారు.

**జర్నలిజం పవిత్రమైన వృత్తి**

జర్నలిజం పవిత్రమైన వృత్తి అని ఈ పవిత్రమైన వృత్తిలో మనమందరం కలిసి నడుద్దామని వనపర్తి డి పి ఆర్ ఓ వెల్లడించారు. శనివారం టి యు డబ్ల్యూ జె ఐ జె యు డైరీని ఆయన ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం పవిత్రమైనదని అలాంటి వృత్తిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయేలా మన కథనాలు ఉండాలని పథకాల మన రాసిన కథనాల వల్ల అంతిమంగా ప్రజలకు మేలుకొలుపు విధంగా ఉండేలా రాయాలన్నారు. రోజువారీగా మన పనితనాన్ని ప్రతిబింబించేందుకు ఎప్పటికప్పుడు నెమరు వేసుకొని మరింత ముందుకు సాగేందుకు జర్నలిస్టులకు డైరీ ఉపయోగపడుతుందన్నారు.
వృత్తి లో మేలుకొలుపు కోసం డైరీ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి మాధవరావు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పొర్ల రెడ్డి, కొంతం ప్రశాంత్, కొండన్న యాదవ్, మోహన్, రాజేందర్, మాజీ పట్టణ అధ్యక్షులు బి లక్ష్మణ్, నా కొండయ్య యాదవ్, బి విజయ్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు రవికాంత్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ద్వారపోగు మన్యం, ఎస్వీ రమేష్, టి అరుణ్ రాజ్, అంజి, వహీద్, నరసింహ రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల దిశా మార్చిన బడ్జెట్

- మాజీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము హర్షం

**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**



2025- 26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ ప్రజల దిశ మార్చే విధంగా ఉందని ఈ బడ్జెట్ పేద మధ్యతరగతి సామాన్య ప్రజలకు ముఖ్యంగా రైతులకు మేలు చేస్తుందని బిజెపి వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో ఎనిమిదవ సారి బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గూడ్ న్యూస్ చెప్పిందని ఈ బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ లో సడలింపు 36 ఔషధాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ రద్దు బీమా రంగంలో ఎఫ్ డీఐ 100% వరకు పెంచడం వచ్చే వారం ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు ప్రవేశపెట్టడం గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా సౌకర్యం కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం. జరిగిందని ఆయన తెలిపారు, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు గతంలో ఉన్న మూడు లక్షల పరిమితిని ఏకంగా ఐదు లక్షల పెంచడం రైతుల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపించడం జరిగిందని ఆయన అన్నారు. అంతేకాక మధ్యతరగతి ప్రజలకు కేంద్రం నిజమైన తీపి కబురు చెప్పిందని 12 లక్షల వరకు తను మినహాయించి నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అని అన్నారు. అంతే కాక దేశంలోని ప్రతి జిల్లా కేంద్రాలలో గల ప్రభుత్వ ఆసుపత్రులలో క్యాన్సర్ సెంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు ఈ బడ్జెట్ లో నిర్ణయం తీసుకోవడం కూడా పేద ప్రజలకు వైద్య పరంగా ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. విద్య ,వైద్యం వ్యవసాయ రంగం ,పైన సుష్మ చిన్న తరహా పరిశ్రమలకు 10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులను అందించడం ఎస్సీ ఎస్టీ మహిళలకు ఔత్సాహిక పారిశ్రామిక వేతల కింద రెండు కోట్ల రుణాలు మంజూరు చేస్తూ ఈ బడ్జెట్లో గొప్ప నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు, అంతే కదా తపాలా శాఖ అంగన్వాడి కేంద్రాలకు కొత్త హంగులు ప్రభుత్వ పెట్టుబడుల పెంపకం ఎమ్ ఎస్ ఎం ఈ లకు 20 లక్షల కోట్ల రుణాలను ఇవ్వడం తో పాటు రైతులకు వడ్డీ రైతు కింద ఐదు లక్షల విలువ చేసే క్రెడిట్ కార్డులు అందజేయడం మొత్తం 27 కీలక రంగాలకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యత కల్పించడం మామూలు విషయం కాదని అన్నారు. ఎన్నో అంచనాలు మరెన్నో ఆశల నడుమ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా మున్నూరు రవీందర్ ఆనందాన్ని వ్యక్త చేశారు. మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట కల్పించే విధంగా ఈ బడ్జెట్ రూపు దిద్ది ప్రజల ముందు ఉంచడం దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన ఈ బడ్జెట్ ను జీర్ణించుకోలేని టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేయడం బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ రాజకీయ లబ్ధి కోసం అప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రం ఆరు గ్యారెంటీలను చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఈరోజు ప్రభుత్వాన్ని డిసాల్ చేస్తేఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేరని బచ్చు రాము ఎద్దేవా చేసినాడు ప్రతి ఒక్కరు సహకరించాలని అభినందనలు తెలుపాలని ఆయన సూచించారు.

## శ్రీకృష్ణ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:**



సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో బిఆర్ఎస్ నాయకులు ఆటో బలరాం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీకృష్ణ హెూటల్" ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వినియోగదారులకు సరికొత్త రుచులను పరిచయం చేస్తూ శ్రీకృష్ణ హెూటల్ దినదినాభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు బిజిలి సాంబయ్య, కుంట సిద్ధిరాములు, యేసు, నదీమ్ రాయ్, కుంటి మల్లేష్, కాలే నాగేష్, కాలే గణేష్, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పిల్లలకు సామూహిక పుట్టినరోజు వేడుకలు

**టీ మీడియా,ఫిబ్రవరి 1,గోదావరిఖని :**
రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న పిల్లలకు శనివారం జరిగిన సామూహిక పుట్టినరోజు వేడుకలలో ముందుగా పిల్లలందరికీ కొత్త బట్టలు అందించి పిల్లలు వాటిని ధరించిన అనంతరం భారీ బర్త్ డే కేక్ ను కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు పిల్లలతో కెక్ కట్ చేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా రామగుండం తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు ఫిబ్రవరి 1 న సాముహిక పుట్టిన రోజు వేడుకలు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో జరుపడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ ఆశ్రమం లో ఉన్న పిల్లలను తబితా ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్,అతని భార్య విమల వారి కుటుంబ సభ్యులు తమ స్వంత పిల్లల లాగా చూసుకుంటున్నారని వారు అన్నారు.అనంతరం ఆశ్రమ నిర్వహకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రేణికుంట్ల నరేంద్ర,మారుపల్లి నవీన్ కుమార్,కందుల పోచన్న,దాసరాపు రాజేంద్ర ప్రసాద్,మొయిద్ సన్నీ, జ్ఞాన్ జాన్,మద్దెల రామస్వామి,మొగరం వెంకటి,రేవల్లి పద్మ ప్రవీణ్, కంది సుజాత నాగరాజు, పద్మ శోభ,ఎం.ఏ గౌస్, తోడుపునూరి రమేష్, సంతోష్,మండల శ్రీనివాస్, గీత రాజ్ అకాడమీ ఛైర్మెన్ బట్టల గీత,పులిపాక రవీందర్,సతీష్,నరేష్, రాజు,ఫాస్టర్,తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పుల కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తిరుపతి మాదిగ పిలుపు నిచ్చారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని నేటికి అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 7వ తేదీన మాదిగల సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అప్పటిలోగా ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసి మాదిగల యొక్క మద్దతు పొందాలని లేని ఎడల ప్రభుత్వానికి మాదిగలు చావు డప్పు మోగిస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక కమిషన్ లను ఏర్పాటు చేయాగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇచ్చినప్పటికీ కొంతమంది స్వార్థపరుల యొక్క మాటలు వింటూ వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తూ మాదిగల యొక్క ఓపికను పరీక్షిస్తున్నారని తెలిపారు. యావత్తు సమాజం మాదిగలకు మద్దతు ఇస్తుండగా వర్గీకరణ వ్యతిరేకులకు కనీసం తమ కులంలో కూడా పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం లేదు అని తెలిపారు. అందులో భాగంగా నిర్వహించే వేల గొంతులు లక్షల డప్పుల యొక్క కార్యక్రమాన్ని వనపర్తి మండలంలోని మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, గద్వాల కృష్ణ మాదిగ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు, మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పరశురాం మాదిగ , మాదిగ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు డప్పు స్వామి, మాదిగ వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చింతకుంట మద్దిలేటి మాదిగ, చందాపురం రాములు, కొమ్ము బాలయ్య , కొమ్ము చెన్నయ్య , కోళ్ల వెంకటేష్ , తగవుల వెంకటస్వామి, ఉద్యోగుల సమైక్య జాతీయ కమిటీ సీనియర్ నాయకులు డాక్టర్ భగవంతు , కేశవులు , గంధం నాగరాజు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రంగా గాళ్ళ మధు, సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్డెమాన్ గోవిందు, ఉపాధ్యక్షులు విష్ణు, జోగు శాంతన్న, ఉద్యోగుల సమైక్య నాయకులు తదితరులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాల్ పోస్టర్ , కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## కేంద్రం విధానాలతో వ్యవసాయరంగం కుదేలు

**టీ మీడియా, ఫిబ్రవరి 1,వనపర్తి బ్యూరో :**



వ్యవసాయ రంగం, రైతుల మీద తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందిఅని మాజీ మంత్రి శింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం ఆహార సబ్సిడీని తగ్గిస్తూ పోవడమే కేంద్రం పనిగా పెట్టుకున్నది. ఇది పేద ప్రజల జీవితాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. 2025 – 26 బడ్జెట్లో కేంద్రం రాజకీయ అవసరాలనే ఉపయోగించుకున్నది తప్ప దేశ సమ్మిళిత అభివృద్ధి మీద దృష్టి సారించలేదు. ఇలాంటి బడ్జెట్ తో కేంద్రం పదే పదే చెప్పే వికసిత్ భారత్ సాధ్యం అవుతుందా ? దేశమంటే మట్టి కాదోయ్ .. దేశమంటే మనుషులోయ్ అన్న నిర్మలా సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలు మాత్రమే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం.

తెలంగాణ మరోసారి మోసపోయింది. నిధులు రాబట్టడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది .. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రం లేఖలు రాసి చేతులు దులుపుకున్నారు . ఏడాదిలో 30 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి ఏం సాధించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలి. 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు మొత్తం 16 మంది 8 రూపాయలు తేలేకపోయారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాన్ని ప్రజలు గమనిస్తున్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయడం చూపడంపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణి

**టీ మీడియా, పిబ్రవరి 1,ఎండపల్లి :**
మండలం కొత్తపేట గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్రావ్ ఆధ్వర్యంలో, సమాజ సామాజిక బాధ్యత కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ తొ పాటు బ్యాంక్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్,అనిల్,చేతులమీదుగా కొత్తపేట లొని ప్రాధమిక పాఠశాల కు,అంగన్వాడి కేంద్రానికి విద్యార్థులకు భోజనం చేయడానికి 100 స్టీల్ ప్లేట్స్, ఆటవస్తువులు, చార్ట్స్, విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,తిరుపతి,శైలజ, యాదలక్ష్మి, జగన్నాథ రావు,అంగన్వాడి టీచర్ రమ, పాల్గొన్నారు. తదానంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో** :వనపర్తి పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్ వెంకటేశ్వర్లు ను శనివారం బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది.



## మంజూరి పత్రాల అందజేత

**టీ మీడియా, ఫిబ్రవరి 1,చిన్న చింతకుంట :**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామంలో వాల్మీకి దేవాలయాన్ని దర్శించుకుని, ఆలయ నిర్మాణ పనులకు 5 లక్షల రూపాయలను శాంక్షన్ చేసి, వాల్మీకి సంఘ నాయకులకు ప్రొసీడింగ్స్ అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దమగ్నాపూర్ గ్రామానికి చెందిన వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసి, తదనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అన్నారు.

# ఎస్సీ ఎస్టి ఆవాస ప్రాంతాల రోడ్లకు మహార్దశ

**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ ఎస్టి ఆవాస ప్రాంతాల రోడ్లకు మహార్దశ. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తండాలకు, ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం. జీఓ అర్టీ నెంబర్ 71 ప్రకారం తండాల రోడ్ల నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు. జీఓ అర్టీ నెంబర్ 71 ప్రకారం 78 ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ జీఓ లు జారీ చేసిన ప్రభుత్వం. ఈ నిధుల మంజూరీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పంచాయతీరాజ్ శాఖ సీతక్క కి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి, కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని



గిరిజన తండాలకు, ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రతిపాదనలతో కూడిన అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు 16 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవోలు జారీ చేసింది. దీంతో నియోజకవర్గం పరిధిలోని పలు తండాలకు రహదారుల నిర్మాణం, నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రహదారుల నిర్మాణంతో పల్లె ప్రాంతాల్లోని ప్రాంతాలన్నింటికీ రోడ్డు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరీకి సహకరించిన ప్రభుత్వ పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## మేమంతా ఒక టీం

**టీ మీడియా, ఫిబ్రవరి 1, మేడ్చల్:**
సైబరాబాద్ కమిషనర్ రేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో శనివారం మేమందరం ఒక టీం అనే నినాదంతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలాంటి కేసునైనా సమర్ధంగా, సమన్వయంగా చేదిస్తూ ప్రజలకు మంచి శాంతి భద్రతలు అందించడానికి మేమంతా ఒకే టీం అనే నినాదాన్ని తెలియజేస్తూ ఈరోజు టీం మొత్తం ఒకే రకమైన టీషర్ట్ వేసుకొని ఈ యొక్క స్ఫూర్తిని టీం లో నింపడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలియజేశారు.



## మత్స్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

**టీ మీడియా, ఫిబ్రవరి 1, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి జాతర సందర్భంగా నిర్వహించినటువంటి ఉమ్మడి పెబ్బేరు మండల స్థాయి వాలీబాల్ పోటీలలో మత్స్య కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతిని కైవాసం చేసుకున్నారు ప్రతిభ కనబరిచిన అటువంటి విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగలక్ష్మి ఓఎస్ఏ డాక్టర్ భాను ప్రకాష్ లు అభినందించారు. వీరు మాట్లాడుతూ క్రీడలలో రాణించినవారు అన్ని రంగాలలో ముందు ఉంటారని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ దామోదర్ పాల్గొన్నారు.



## శ్రీ మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 01, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో శ్రీ విజయ గణపతి దేవాలయంలో పద్మశాలి కులదైవం అయినటువంటి శ్రీశ్రీశ్రీ మార్కండేయ స్వామి మహర్షి జన్మదిన వేడుకలను శనివారం పద్మశాలి అధ్యక్షుడు వనం సత్యనారాయణ ఆధ్వర్యంలో పద్మశాలి భక్తుల సమూహంలో వేద పండితులచే స్వామివారికి అభిషేకాలు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు వోడ్నాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పిలుమల్ల గట్టయ్య,అడెపు తిరుపతి,వేముల వెంకటేశం,జి సంతోష్, వేముల హరిప్రసాద్, మహిళలు, పెద్దలు,త దితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్యువల్ డే సెలబ్రేషన్స్

• ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 1, మేడ్చల్:**





కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం సాయంత్రం ఎస్.ఎన్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన "శ్రీ వేదంతా పబ్లిక్ స్కూల్" అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు, శ్రీధర్, ఆర్.కె.సింగ్ , సురేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అంతేకాక విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేసిన ప్రియుడు

• ధర్నాకు దిగిన ప్రియురాలు

**టి మీడియా, ఫిబ్రవరి 1, ధర్మారం:**



ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ధర్నాకు దిగింది ఓ ప్రియురాలు.. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్ అనే వ్యక్తితో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమ గా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష.. వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని చెబుతూనే ఉన్నాడంటూ శిరీష వాపోయింది. కానీ, పాప పుట్టిన తరువాత పెళ్లి విషయాన్నీ ప్రస్థావించలేదని చెప్పింది%ొ% పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ బోరున విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ప్రియురాలు.. ప్రియుడి ఇంటి ముందు కూర్చుని ధర్నా కు దిగింది. బాధితురాలికి మహిళా సంఘాలు కూడా మద్దతుగా నిలిచాయి. ఈ విషయం తెలిసిన వెంకటేష్.. ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయాడు. అయితే, తనకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని ప్రియురాలు చెబుతుంది. వెంకటేష్.. పై పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది%ొ%పాప తో కలిసి అక్కడే ధర్నా చేస్తున్నారు. వెంకటేష్ మాత్రం ఇంటికి రావడం లేదు. కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో లేరు. పోలీసులు స్పందించి తనకు న్యాయం చేయాలనీ కోరుతున్నారు శిరీష.



## ఈదమ్మ తల్లి దేవత ఆలయానికి పూజ సామాగ్రి, పాత్రలు, వితరణ

### పూజారులకు పూజ సామాగ్రి అందించిన ఆకుతోట రామస్వామి

**టీ మీడియా, ఫిబ్రవరి 1, చిన్నంబావి:**
కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన నూతనంగా నిర్మించిన ఈదమ్మ తల్లి దేవత ఆలయానికి కొల్లాపూర్ స్థానిక నివాసి ఆకుతోట రామస్వామి పూజ సామాగ్రిని దేవాలయ పురోహితులకు ఆలయ కమిటీ సిబ్బందికి అందించడం జరిగింది. ఈనెల శుక్రవారం ఈదమ్మ తల్లి దేవత నూతన విగ్రహాన్ని పూనః ప్రతిష్టించిన సందర్భంగా ఈ కార్యక్రమంలో తమవంతుగా ఆకుతోట రామస్వామి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు పూజ సామాగ్రి, అందించడం జరిగింది. అనంతరం బ్రాహ్మణుల శాస్త్రోక్తంగా ఈదమ్మ తల్లి దేవతను దైవ దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుతోట రామస్వామి మాట్లాడుతూ కొల్లాపూర్ శివారులో ఉన్న ఎంతో ప్రసిద్ధిగాంచిన మహిమలు గల తల్లి ఈదమ్మ తల్లి, దేవాలయానికి ప్రతి సంవత్సరం ఈదమ్మ తల్లి దేవాలయానికి తమ వంతుగా సహాయము అందిస్తున్నాము. ఈ పుణ్య కార్యక్రమంలో మేము పాలుపంచుకోవడం మా కుటుంబ సభ్యులకు మాకు ఎంతో ఆనందంగా ఉంటుంది అని ఆ తల్లి దీవెనలు మాకు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈదమ్మ తల్లి దేవత ఆలయానికి దైవదర్శనం కొరకు చుట్టూ పక్కల గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు, అభిమానులు తరలిరావడం తో ఆలయ ప్రాంగణం సందడి గా మారింది



## ఆంజనేయస్వామిని దర్శనం చేసుకున్న

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 1,** వనపర్తి బ్యూరో : కాశీంనగర్ ఎర్రగట్టు అంజనేయ స్వామిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనిఆంజనేయస్వామి ని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.





